సమస్యలు తెలుసుకొనేందుకు వస్తే అరెస్ట్‌లా !

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పూడూరు, డిసెంబర్ 12: హాస్టల్ విద్యార్థినుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లున్న మాజీ మంత్రులు సబితారెడ్డి, సత్యవత్ రాథోడ్‌లను పోలీసులు అరెస్టు చేయడం తగదని మండల మాజీ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటయ్య పేర్కొన్నారు. గురు వారం పూడూరు మండలం మన్నెగూడలోని గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని తెలిపారు. తాండూరులోని గురుకుల పాఠశాల విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురికాగా వారిని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రులను పోలీసు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కేసీఆర్ రాష్ట్రంలో 1000 గురుకుల పాఠశాలాలను ఏర్పాటు చేసి నాణ్యమైన సన్న బియ్యం అందజేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సరైన భోజనం అందించకపోవడంతో రోగాలబారిన పడుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రజా పాలన గాలికి వది లేశారని వెంకటయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సార్లు అరెస్టులు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ నాయకుల కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు దయాగౌడ్,జావిద్, రహిస్‌ఖాన్, సైయ్యద్ ఫాజల్, ఫైయాస్‌ఖాన్, హాలీఖాన్ ఉన్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

తాండూరు రూరల్, డిసెంబరు 12: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కరణ్‌కోట పోలీసు స్టేషన్‌లో ఐసీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ రూ.12 లక్షల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన 40 సీసీ కెమెరాలను డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పాటును అందిస్తాయని తెలిపారు. సమాజంలో నేరాలు, ప్రమాదాలు, దొంగతనాలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. ప్రతీ గ్రామంతో పాటు దుకాణాలు, ఇండ్లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కోటీ రూపాయలు ఖర్చు చేసి ఇల్లు కట్టుకుంటారు, కానీ రూ.16 వేలు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం లేదన్నారు. ఐసీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఐసీఎల్ ప్లాంట్ హెడ్ శ్రీనివాసన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలు సహాయకారిగా ఉంటాయన్నారు. ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఎస్సై విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీఎల్ చీఫ్ సెక్యూరిటీ అధికారి సదానింరంజన్, రాంరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

కరణ్‌కోట పీఎస్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉషశ్రీ

కొడంగల్, డిసెంబర్ 12: రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని గ్రామాల్లో వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వివిధ పార్టీల నాయకులను కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె పార్టీల నాయకులకు పోలింగ్ కేంద్రాల జాబితా అందించారు. కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు ఇందనూర్ బషీర్, రమేశ్‌బాబు, నాగప్పలతో పాటు సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ తదిరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల స్థితిగతుల పరిశీలన

ఎన్కెపల్లిలో ప్రజాపాలన దరఖాస్తు లబ్ధిదారులను పరిశీలిస్తున్న అధికారులు

పూడూరు, డిసెంబర్ 12: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్ల స్థలాలు, వారి స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి (డీపీవో) జయసుధ పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం ఎన్కెపల్లి, మీర్జాపూర్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న బోజనం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బియ్యం, కూరగాయలతో భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పాండు,ఎంపీవో సుందర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, మాణిక్యం, మురళీకృష్ణ, మాజీ ఎంపీటీసీ సురేందర్ తదితరులు ఉన్నారు.

మొబైల్ యాప్‌తో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల అర్హులను పరిశీలిస్తున్న అధికారులు

దోమ, డిసెంబర్ 12: మండల పరిధిలోని దోమ గ్రామంతో పాటుగా అనుబంధ గ్రామం అయిన ఉదన్‌రావుపల్లి, దిర్సంపల్లి గ్రామాల్లో గురువారం మండల ప్రత్యేక అధికారి హన్మంత్‌రావు, ఎంపీడీవో మహేశ్‌బాబు పంచాయతీ కార్యదర్శులతో కలిసి మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన సందర్భంగా ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఇంటి యజమాని వివరాలు మొబైల్ యాప్‌లో ఎంటర్ చేయగా మూడు రకాల ఫొటోలను అడుగుతుందని ఫొటోలతో పాటుగా యజమాని బీపీఎల్(బిలో పావర్టీ లైన్) ఏబీఎల్(ఏబోవ్ పావర్టీ లైన్) వివరాలను ఎంటర్ చేయగా వారి స్టేటస్ యాప్‌లో డిస్‌ప్లే కావడంతో వారు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులా కాదా అనేది తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హన్మంత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, ఇండ్ల యజమానులు పాల్గొన్నారు.

నేటి నుంచి లొంక ఆంజనేయ స్వామి ఉత్సవాలు



పోస్టర్లు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పరిగి, డిసెంబర్ 12 : పరిగి మండలం కాళ్లాపూర్ పరిధిలోని శ్రీ లొంక ఆంజనేయస్వామి వారి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఈనెల 15వ తేదీ ఆదివారం వరకు జరగనున్నాయి. 13వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, కలశ స్థాపన, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, శ్రీ ఆంజనేయ స్వామి సహస్ర నామము, రాత్రికి భజన, 14వ తేదీ ఉదయం నిత్యపూజ, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సత్సంగ ప్రవచనములు, సాయంత్రం 5 గంటలకు శకటోత్సవములు, రాత్రికి భజన, 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు రథోత్సవం, ఉదయం 10 గంటలకు శ్రీ అంబ భవానీ మాత బోనాలు, అమృత స్నానం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు ఎస్.రమేశ్, పి.జంగయ్య, ఎస్. పులేందర్, ఎస్.జంగయ్య, జి.రమేశ్, కె.ఆంజనేయులు, కె.సాయిబాబా, జి.శ్రీశైలం తెలిపారు. గురువారం ఆలయ ఉత్సవాల పోస్టర్‌ను వారు విడుదల చేశారు.

బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

తాండూరు, డిసెంబర్ 12:బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు సంక్షేమంగా ఉన్న గురుకులాలు, హాస్టళ్లు కాంగ్రెస్ పాలనలో సంక్షోభానికి నిలయంగా మారాయని వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్ పేర్కొన్నారు. తాండూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘటనను తెలుసుకున్న మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితాఇంద్రారెడ్డి గురువారం విద్యార్థులను పరామర్శించేందుకు వస్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడంతో తాండూరులో గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను కాంగ్రెస్ నేతలను విద్యార్థినుల వద్దకు పంపిస్తున్న అధికారులు తమనెందుకు పంపించడం లేదంటూ నిలదీశారు.

వసతి గృహంలో ఇంత నిర్లక్ష్యం జరిగినా పట్టించుకోని ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హాస్టల్ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించేలా ప్రతిపక్షాల అరెస్టులు జరుగుతున్నాయని, విద్యార్థుల బాగోగులు తెలుసుకునేందుకు వస్తున్న బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడంపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తాండూరు: మాజీ మంత్రుల అరెస్టును నిరసిస్తూ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ప్రజలు కాంగ్రెస్ అరాచకాలను కళ్లారా చూస్తున్నారని త్వరలో వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. తాండూరులో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించి, నాణ్యమైన వైద్యం అందించాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నర్సింహులు, శ్రీనివాస్‌చారి, శోభారాణి, శకుంతల, సలీం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

కులకచర్ల : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

మర్పల్లి మండల కేంద్రంలో..

కులకచర్ల, డిసెంబర్ 12 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ముగిశాయి. వివిధ క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. క్రీడల్లో పాల్గొన్న జట్లకు, వ్యక్తులకు బహుమతులు అందజేశారు. అథ్లెటిక్స్ బాలుర విభాగంలో కొత్తపల్లికి చెందిన శ్రీకాంత్, అంతారంకు చెందిన మహేశ్, 400 మీటర్ల పరుగు పందెంలో పురుషుల విభాగంలో ఆంజనేయులు ప్రతిభ కనబర్చారు. షార్పుట్‌లో బాలుర విభాగంలో మరికల్‌కు చెందిన అజార్, కులకచర్లకు చెందిన ప్రవీణ్‌కుమార్‌లు, బాలికల విభాగంలో కులకచర్లకు చెందిన హీరీబాయి, మరికల్‌కు చెందిన బాలమణి ప్రతిభ కనబర్చారు. వాలీబాలో బాలుర విభాగంలో ముజాహిద్‌పూర్, మందిపల్ జట్లు, బాలికల విభాగంలో ముజాహిద్‌పూర్ కులకచర్ల పాఠశాలల జట్లు గెలుచుకున్నాయి. కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో బండవెల్కిచర్ల, మరికల్ జట్లు, బాలికల విభాగంలో చౌడాపూర్ మరికల్ జట్లు గెలుచుకున్నాయి. ఖోఖో పోటీల్లో బాలుర విభాగంలో బండవెల్కిచర్ల, ముజాహిద్‌పూర్ జట్లు గెలుచుకోగా బాలికల విభాగంలో కులకచర్ల, పుట్టపహాడ్ పాఠశాలల జట్లు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ మురళీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, ఆనందం, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంట్వారం: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్ ఆవరణలో సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన జట్లకు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో నాగరాజ్, ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, మండల నాయకులు వెంకటేశం, యాదగిరి, శ్రీనివాస్, నర్సింహులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్పల్లి: మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదపడుతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహించిన సీఎం కప్పు ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ఓడిన విద్యార్థులు అదైర్య పడొద్దని అన్నారు.. క్రీడాకారులను ప్రొత్సహించాలని సూచించారు.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ ఫసీయుద్దీన్, ఎంపీడీవో రాజమల్లయ్య, మండల నాయకులు సురేశ్ యాదవ్, నాగేశ్, ఆనందం, సుగ్రీవ్, సూపరింటెండెంట్ కృష్ణారావు, షఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

బంట్వారం మండల కేంద్రంలో..

అంగన్‌వాడీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కులకచర్ల, డిసెంబర్ 12 : చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఉపాధ్యాయులు, నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తుందని, పాఠ శాలలతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని పేర్కొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ధారూరు, డిసెంబర్12: అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ధారూరుస్టేషన్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థినులతో ఉపాధ్యాయుడు కిష్టయ్య అసభ్యకరంగా ప్రవర్తించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘనాయకులు ఆ ఉపాధ్యాయునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు మరోసారి జరగ కుండా జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుడు కిష్టయ్యపై గతంలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు అయి జైలుకు పంపిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎండీ అంజాద్, రాజు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వాణీశ్రీ, యువజన సంఘ సభ్యులు సాయి కిషోర్, విజయ్ కిషన్, కృష్ణ,సతీష్ శర్మ, గ్రామ ప్రజలు ఉన్నారు.

క్లోరల్ హైడ్రేట్ పట్టివేత

బషీరాబాద్, డిసెంబర్ 12 : ఓ వ్యక్తి ఇంట్లో నుంచి ఐదు కిలోల క్లోరల్ హైడ్రేట్(సీహెచ్)ను పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై రవికుమార్ గురువారం తెలిపారు. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బాస్కర్‌గౌడ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కొడంగల్ వరప్రతాప్‌గౌడ్ ఇంట్లో సోదాలు నిర్వహించగా ఐదు కిలోల క్లోరల్ హైడ్రేట్ లభించిందన్నారు. దీంతో సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా సీహెచ్‌ను కర్ణాటక రాష్ట్రానికి చెందిన నాగరాజుగౌడ్ దగ్గర నుంచి గంపగుత్తగా తీసుకుని కర్నాటక రాష్ట్రంలో కల్తీ కల్లు తయారు చేసే వారికి ఎక్కువ మొత్తానికి విక్రయిస్తున్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. క్లోరల్ హైడ్రేట్ కలిగి ఉండుట, విక్రయించడం నేరమని తెలిపి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చిక్లోరల్ హైడ్రేట్ కలిగి ఉన్న, సరఫరా చేసిన కల్తీ కల్లు విక్రయించిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సోదాల్లో ఎస్సై నిజాముద్దీన్, సిబ్బంది, మహేశ్, సతీష్, శ్రీనివాస్, భీమయ్య, సుల్తాన్, కిషోర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభల పోస్టర్లు విడుదల

పరిగి, డిసెంబర్ 12 : పరిగిలో ఈనెల 14వ తేదీన జరిగే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్లు గురువారం పరిగి మండల విద్యాధికారి గోపాల్ విడుదల చేశారు. పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.1లో ఎంఈవో పోస్టర్లు విడుదల చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ పరిగి మండల శాఖ అధ్యక్షుడు దశరథ కోరారు. మహాసభల కన్వీనర్ కె.వెంకటయ్య, కోశాధికారి బి.బిచ్చయ్య, జైపాల్, ఎల్. రాములు, బుగ్గయ్య, హన్మంతు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, డిసెంబర్ 12 : మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం కుంటి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింహులు రూ. మూడు వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధబాల్‌రెడ్డి, నాయకులు పినమోని చంద్రయ్య, వడ్డె చిన్న వెంకటయ్య, బోరింగ్ నర్సింహులు, ఎర్రంమైబు, ఎర్రం లక్ష్మయ్య, ఎర్రం శ్రీను, వెంకటయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దౌల్తాబాద్,డిసెంబర్ 12: మండలంలోని కుదురుమళ్ల గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kottam Ramulu S/o K. Narsappa, age 51 years, Occ: Business, R/o H.No. 2-104, ThimmareddyPally Village Doulthabad Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** Kottam Ramulu S/o K. Narsappa, age 51 years, Occ: Business, R/o H.No. 2-104, Thimmareddy Pally Village Doulthabad Mandal, Vikarabad Dist., **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 363.00.00 Sq.Yrds out of Sy.No.81/E1/1/1 situated at Thimmareddy pally Village, Doulthabad Mandal, Vikarabad Dist., Which is bounded as under: **East:** Road and Open Place, **West:** House of B.Narsamma, **North:** Bellam Nogulappa, **South:** BT Road and K. Anjaneyulu House.
MALLIKARJUN B.A, LL.B.
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఆకతాయిల వీరంగం

మద్యం తాగి పాఠశాల తలుపులు పగుల గొట్టి రాళ్లు వేసిన దుండగులు

కులకచర్ల, డిసెంబర్ 12 : మండల పరిధిలోని ఘనాపూర్ గోప్యనాయక్‌తండాలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సాయంత్రం ఆకతాయిలు వీరంగం సృష్టించారు. పాఠశాల ఆవరణలో కూర్చొని మద్యం తాగి సీసాలను పగుల గొట్టి, పాఠశాల తలుపులు పగుల గొట్టి రాళ్లు విసిరారు. చాలా రోజుల నుంచి పాఠశాల సమయం ముగిసిన తర్వాత ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లి దండ్రులు పేర్కొంటున్నారు. గురువారం పాఠశాలకు వెళ్లి పరిస్థితులను చూసిన పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ పాఠశాలలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడటం దారుణమన్నారు. దేవాలయం లాంటి పాఠశాలలో మద్యం తాగి సీసాలు పగుల గొట్టి వీరంగం సృష్టించిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసులు ఇప్పటికైనా దృష్టి సారించాలని అన్నారు.

DOCUMENT LOST
M.A. RASHEED
R/o. తుర్కయంజాల్, ప్లాట్ నెం. 115/B, విస్తీర్ణం: 100 గజములు ఉన్న ప్లాట్ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ SRO హయత్‌నగర్ నెం. 11041/1988 గల దస్తావేజు పోయినవి. దొరికినవారు దయచేసి సంప్రదించగలరు.
Contact
9849202863

డాక్యుమెంట్ పోయినది
ARSHIYA R/o Turkayamjal, Plot Turkayamjal గ్రామములో ఉన్న Plot No: 24, సర్వే నెం: 92, విస్తీర్ణం: 1000 గజములు ఉన్న ప్లాట్ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ SRO HAYATHNAGAR No: 603/1979 గల దస్తావేజు పోయినవి. దొరికినవారు దయచేసి సంప్రదించగలరు.
Cell: 9849202863

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962